


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శనివారం 30 ఆగస్టు 2025 పేజీలు : 10




## ఎరువులను అధిక ధరలకు విక్రయించినా..

# కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవు

నారాయణపేట జిల్లాలో ఎరువులను అధిక ధరలకు విక్రయించినా.. కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో 80 శాతం ఎరువుల విక్రయాలు సాఫీగా సాగాయని, మరో పక్షం రోజుల పాటు కొనసాగే 20 శాతం ఎరువుల విక్రయాలు కూడా అలాగే ఉండాలని ఆమె సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ఎరువుల డీలర్లకు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం

# బ్లాక్ లో యూరియా అమ్మితే కఠిన చర్యలు




బ్లాక్ లో యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి డీలర్లను హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో నియోజకవర్గ ఫెర్టిలైజర్ డీలర్లతో యూరియా సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రైతులు ఎదుర్కుంటున్న యూరియా కొరత సమస్య మీద సంభందిత అధికారులతో ఆరా తీసారు. నియోజకవర్గంలో రైతులకు ఎక్కడా కూడా ఇబ్బంది రాకూడదని వ్యవసాయ శాఖ సిబ్బందిని మరియు డీలర్లను హెచ్చరించారు. బ్లాక్ లో యూరియా విక్రయించే డీలర్ల పై చర్యలు తీసుకొని వారి డీలర్షిప్ ను రద్దు చేసి వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు

## భూ నిర్వాసితుల హక్కుల కోసం

# ఎప్పటికీ పోరాటం చేస్తాను

- ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు విజయవంతం కావడానికి మీరు చేసిన త్యాగమే ప్రధాన కారణం
- రిజర్వాయర్ పూర్తయితే 8 లక్షల ఎకరాల పంటలకు నీరందుతుంది ఎమ్మెల్యే
- భూమి విలువను డబ్బుతో కొలవలేం భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే
- భూ నిర్వాసితుల త్యాగానికి సరైన గౌరవం కల్పిస్తాం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి
- 4 తండాలలోని 237 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ
- ఉదండాపూర్ వల్లూరు పరిధి తండాలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల నియోజకవర్గంలోని ఉదండాపూర్ వల్లూరు గ్రామాల పరిధిలోని పలు తండాలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. వల్లూరు గ్రామ పరిధిలోని తుమ్మలకుంట తండా, రేగడి పెట్టి తండా, చిన్నగుట్ట తాండా మరియు ఊదండపూర్ పరిధిలోని ఒంటి గుడిసె తండాలకు సంబంధించిన ఇళ్ల స్థలాల పట్టాలను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు మరియు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి భూ నిర్వాసితులకు అందజేశారు. ఉదండాపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితుల హక్కుల కోసం నేను ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటానని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అనిరుధ్ రెడ్డి గారు స్పష్టం చేశారు. శుక్రవారం జడ్చర్ల మండలంలోని చిన్నగుట్ట తాండ నిర్వహించిన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: కాంగ్రెస్ నేతలు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని, క్రీడల్లో అత్యున్నత స్థాయిలో రాణించేలా కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ.రవికుమార్ ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ధ్యాన్ చంద్ వరుసగా మూడు ఒలింపిక్స్ లో ఒంటి చేత్తో భారత దేశానికి హాకీలో బంగారు పతకాలు తీసుకుని వచ్చాడని, ఆయన జయంతి సందర్భంగా ప్రతి ఏటా జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఎలాంటి సదుపాయాలు లేని సమయంలో, హాకీలో మంత్రముగ్ధులను చేస్తూ, ధ్యాన్ చంద్ చూపించిన ప్రదర్శన అలనాటి జర్మనీ నియంత హిట్లర్ ను సైతం కట్టిపడేసిందని అన్నారు. ధ్యాన్ చంద్ మైదానంలో ఉంటే ప్రత్యర్థులు ఆశలు వదులుకునే వారని అన్నారు. అందుకే ధ్యాన్ చంద్ కు హాకీ మాంత్రికుడు అనే బిరుదు వచ్చిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి,



క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తూ, సరికొత్త స్పోర్ట్స్ పాలసీ తీసుకు వచ్చిందని, క్రీడల్లో అత్యున్నత స్థాయికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. క్రీడలతో మెరుగైన ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభించి అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. విద్యార్థులకు చిన్న నాటి నుంచే క్రీడలపై ఆసక్తి కలిగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, కట్టా వెంకటేష్, మందుల నరేందర్, బోయ వెంకటేష్, ఓబులేష్, అస్మొద్దీన్, కల్లూరి గోవర్ధన్, బ్యాగరి సురేష్, తిరుమలాపూర్ నరసింహ,అఫ్రోజ్, ఆనంపల్లి రమేష్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు దామోదర్, రాజ నర్సిహ్మ ను కలిసిన శ్రీశైలం 98 జీవో బాధితులు.

శ్రీశైలం 98 జీఓ,బాధితుల సమస్య పరిష్కార దిశగా కదలికలు

**చిన్నంబావి మండలం ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల నలభై ఏళ్లుగా నష్టపోయిన 98 జీఓ బాధితుల సమస్య పరిష్కార దిశగా కొత్త ఆశలు వెలిశాయి. 1963లో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్, వనపర్తి, అల్లంపూర్ మండలాల పరిధిలోని 65 గ్రామాలు ముంపుకు గురయ్యాయి. లక్షల ఎకరాలు భూములు, దేవాలయాలు, గ్రామాల మధుర జ్ఞాపకాలు నదిలో కలిసిపోయాయి. అయితే ఉపాధి భరోసా కల్పిస్తామన్న ప్రభుత్వ హామీ 98వ జీఓ రూపంలో జారీ అయినా, దాని అమలుపై ఇంకా పూర్తిస్థాయి న్యాయం జరగలేదని బాధితులు వేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల జటప్రోల్ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి 98 జీఓ బాధితుల సమస్యపై స్పందించడంతో, ఇప్పుడు అధికార వర్గాలు కదలికలు మొదలుపెట్టాయి. ఆగస్టు 29న బాధితుల శ్రీశైలం నిర్వాసితులు దాగోజీ రావు, గోవిందు, సుధాకర్, అశ్విని, జలశోధలో సీఈని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు లేఖ పంపిన విషయాన్ని ధృవీకరించిన సీఈ, సమస్యపై తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సెక్రటేరియట్‌లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ, "మీ ఉద్యోగ సమస్యల పరిష్కారంపై మేమే కృషి చేస్తున్నాం, త్వరలోనే న్యాయం జరుగుతుంది" అని బాధితులకు స్పష్టమైన భరోసా ఇచ్చారు. అలాగే మన జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర్, రాజ నర్సిహ్మ ను



హైదరాబాదులో కలిసిన 98 జీవో బాధితులకు ఆయన కీలక హామీ ఇచ్చారు. త్వరలోనే మూడు జిల్లాల కలెక్టర్లు, మంత్రి జూపల్లి కృష్ణారావు, బాధితుల శ్రీశైలం నిర్వాసిత వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఇదిలా ఉండగా, మంత్రి జూపల్లి కృష్ణారావు ఇప్పటికే సంబంధిత కలెక్టర్లకు లేఖలు పంపినట్లు సమాచారం. దీంతో 98 కానుందన్న నమ్మకం మళ్లీ చిగురించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యోగ న్యాయం ఇకపై సాకారం అవుతుందనే ఆశలు పునర్జీవించాయి. ఈ కార్యక్రమంలో దాగోజీ రావు గోవిందు సుధాకర్ కృష్ణ అశ్విని మహేశ్వర్ రావు విజయ్ 98 జీవో బాధితులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు పెట్రోల్ బంక్, నిర్మాణం పనులను పరిశీలన

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

నిర్మాణం పనులు నాణ్యతగా ఉండాలి-

త్వరలో ప్రజలకు అందుబాటులోకి పోలీసు పెట్రోల్ బంక్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** శుక్రవారం వనపర్తి మండలం రాజపేట గ్రామ శివారులో గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల పక్కన నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పెట్రోల్ బంక్ నిర్మాణం పనులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. నిర్మాణం పనుల్లో రాజీపడొద్దని నాణ్యతగా ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. వినియోగదారుల అభీష్టం మేరకు నాణ్యతతో కూడిన ఇంధనం సరఫరా జరుగుతుందని ఇందుకు సంబంధించిన పోలీసుశాఖ పర్యవేక్షణ నిరంతరం ఉంటుందని ఎస్పీ అన్నారు. నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేసి పెట్రోల్ పంపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైట్ ఇంజినీర్ నరేష్, ఏఆర్ఎస్సై నాగరాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ముందు పరిశుభ్రంగా ఉంచుకోండి..



**దేవరకద్ర ఆగస్టు 29 ప్రజా జ్యోతి** ఇంటి ముందల ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు కోరారు. శుక్రవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఫ్రైడే సందర్భంగా మూడవ వార్డులో రహమాన్ నగర్ కురవ గేరి కాలనీలో అధికారులు పర్యటించారు. ఇంటి పరిసరాల ముందు ఉన్న నీటి తొట్టిలో నీటిని నిలువ ఉంచకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు శుభ్రం పరుచుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సీతా నాయక్, రాము, ఆశ వర్కర్లు అంగన్వాడి ఉపాధ్యాయులు సిబ్బంది వారు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం కోసం చెరువును పరిశీలించినఅధికారులు..



**దేవరకద్ర ఆగస్టు 29 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీకేంద్రంలో వచ్చే గురువారము గణేష్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం పెద్ద చెరువును అధికారులు పరిశీలించారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఉత్సాహ కమిటీ సభ్యులు శాంతియుతంగా తీసుకొని వెళ్లాలని అధికారులు కోరారు. పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కోసము అన్ని ఏర్పాట్లు కూడా చేయడం జరుగుతుందని అక్కడ వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. చెరువును పరిశీలించిన వారిలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, స్థానిక ఎస్సై నాగన్న, కొండ శ్రీనివాస్ రెడ్డి, రాంపండు, సిబ్బంది వారు పాల్గొన్నారు.

## పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గణేష్ ఉత్సవాలు



**పెబ్బేరు ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి):** పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గణేష్ పూజ మరియు అన్న దానము కార్యక్రమము లో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామచంద్ర రావు ఇట్టి కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, లు, ఆశా కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ,రామాంజనేయ ఆలయం సాక్షి గణపతి టెంపుల్ దగ్గర భక్తులకు అన్నదానం పెద్ద మారూర్..

-వినాయక విగ్రహ దాత. లోంక శేషమ్మ

-అన్నదానం దాత. లోంక సత్యమ్మ సుగుణమ్మ శేషమ్మ లలిత లక్ష్మి తదితరులు

**చిన్నంబావి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారూర్ గ్రామంలో శ్రీశ్రీ రామాంజనేయ సాక్షి గణపతి మండపంలో మూడు రోజుల నుండి గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నదానం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవాలయ కమిటీ సభ్యులు వినాయక విగ్రదాత.లొంక శేషమ్మ మాట్లాడుతూ అందరికీ గణపతి నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు గణపతి విగ్రదాత లొంక శేషమ్మ అన్నదానం దాత. లొంక సత్యమ్మ సుగుణమ్మ శేషమ్మ లలిత లక్ష్మి తదితరులు. ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లొంక. శేషమ్మ మాట్లాడుతూ “అన్నం పరబ్రహ్మ స్వరూపం, భక్తులకు అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యం” అని పేర్కొన్నారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, ప్రారంభించే పనులలో విఘ్నాలు తొలగి అన్ని శుభకార్యాలు సాఫల్యం చెందాలని గణనాధుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, హనుమంతరావు నరేందర్ గౌడ్, తిరుపతిరావు రమణయ్య శ్రీనివాసులు జనార్దన్ రెడ్డి



భగవంత రెడ్డి నవీన్ తిక్కన ధర్మ రెడ్డి శివకృష్ణ వడ్ల బిచ్చన్న యాదగిరి నాగన్న విగ్రదాత. లోంక శేషమ్మ , సుగుణమ్మ సత్యమ్మ లలిత లక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ లో యూరియా అమ్మితే కఠిన చర్యలు

-ప్రతి రైతుకు యూరియా అందించాలి

-డీలర్లు స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలి

-ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 29 ప్రజా జ్యోతి** బ్లాక్ లో యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి డీలర్లను హెచ్చరించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో నియోజకవర్గ ఫెర్టిలైజర్ డీలర్లతో యూరియా సరఫరాపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులు ఎదుర్కుంటున్న యూరియా కొరత సమస్య మీద సంభందిత అధికారులతో ఆరా తీసారు.నియోజకవర్గంలో రైతులకు ఎక్కడా కూడా ఇబ్బంది రాకూడదని వ్యవసాయ శాఖ సిబ్బందిని మరియు డీలర్లను హెచ్చరించారు.బ్లాక్ లో యూరియా విక్రయించే డీలర్ల పై చర్యలు తీసుకొని వారి డీలర్షిప్ ను రద్దు చేసి వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రతి డీలర్ తమ దుకాణాల వద్ద స్టాక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఈ పాస్ మెషిన్ లో రైతుల వివరాలు నమోదు చేయాలన్నారు.అక్రమంగా యూరియాను నిల్వ చేసిన వారిని గుర్తించి వారి మీద చట్టపరమైన కేసులు పెట్టాలని అధికారులను ఆదేశించారు. సెంటర్ దగ్గర వ్యవసాయ శాఖ సిబ్బంది పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని రైతుకు యూరియా అందేలా కృషి చేయాలని అన్నారు. యూరియాతో పాటు ఇతర గుళికలు,మందులు




తప్పనిసరిగా తీసుకోవాలని రైతులను ఎవ్వరు ఇబ్బంది పెట్టవద్దని డీలర్లకు కోరారు.అదేవిదంగా రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన పెంచి దానికి అనుగుణంగా సదస్సులను ఏర్పాటు చేసి నానో యూరియా వాడకం దిశగా మార్చాలని వ్యవసాయశాఖ సిబ్బందికి,డీలర్లకు సూచించారు. రాబోయే 15 రోజులు వ్యవసాయశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పని చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్,జిల్లా వ్యవసాయ అధికారి,మార్కెట్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణరావు,పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్లు,వ్యవసాయ శాఖ అధికారులు, ఫెర్టిలైజర్ డీలర్లు,మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## జిల్లా సర్వే నివేదిక కమిటీ ఏర్పాటు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 29 ఆగస్టు (ప్రజా జ్యోతి)** నారాయణ పేట జిల్లా సర్వే నివేదిక కమిటీని ఏర్పాటు చేసేందుకు శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని నిర్ణీత గడువులోపు సమర్పించాలని ఆమె ఆదేశించారు. ఆ సమాచారాన్ని క్రోడీకరించి జిల్లా సర్వే నివేదికను రాష్ట్ర కాలుష్య మండలికి అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,ఆర్డీఓ రామచంద్రనాయక్, మైనింగ్ శాఖ ఏ. డీ. సంజయ్, ఇరిగేషన్ ఈ.




ఈ. బ్రహ్మానంద రెడ్డి, తహసీల్దార్లు సతీష్ కుమార్, చింత రవి, తదితరులు పాల్గొన్నారు.

# విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

-ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించాలి

-సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 29ప్రజా జ్యోతి** విధులపట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినచ ర్యలు తప్పవని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజారోగ్యంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి గణనాథుని దర్శించుకొని మొక్కలు నాటారు. అనంతరం ప్రజల ఆరోగ్య సమస్యలపై అధికారులతో మాట్లాడుతూ సీజనల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వైద్య మంత్రితో ఫోన్లో మాట్లాడి బిల్లులు,మందులు సకాలంలో సరఫరా చేయాలనీ కోరారు.తక్షణమే రెండు కొత్త ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి తేవాలని అన్నారు .వైద్యంలో డబ్బులు వసూలు చేయొద్దని విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలంటాయని హెచ్చరిక చేశారు. శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది పనితీరుపై స్పందిస్తూ హాస్పిటల్ పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని అన్నారు.ప్రభుత్వ సహకారంతో మెరుగైన వైద్య సేవలందించాలని సిబ్బందిని ఉద్దేశించి అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు అండ

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి







**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 29ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు ఎంతో అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ పట్టణం తో పాటు వివిధ మండలాలక లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానమని,అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించే బాధ్యత అధికారులదేనని, ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే,వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమస్య వచ్చినా,మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటానని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు.ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, గ్రామాల పార్టీ అధ్యక్షులు,మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం చేస్తాను

ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు విజయవంతం కావడానికి మీరు చేసిన త్యాగమే ప్రధాన కారణం

రిజర్వాయర్ పూర్తయితే 8 లక్షల ఎకరాల పంటలకు నీరందుతుంది ఎమ్మెల్యే

భూమి విలువను డబ్బుతో కొలవలేం భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే

భూ నిర్వాసితుల త్యాగానికి సరైన గౌరవం కల్పిస్తాం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

4 తండాలలోని 237 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ


ఉదండాపూర్ వల్లూరు పరిధి తండాలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, ఆగస్ట్ 29, ప్రజా జ్యోతి** జడ్చర్ల నియోజకవర్గంలోని ఉదండాపూర్ వల్లూరు గ్రామాల పరిధిలోని పలు తండాలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. వల్లూరు గ్రామ పరిధిలోని తుమ్మలకుంట తండా, రేగడి పెట్టి తండా, చిన్నగుట్ట తాండా మరియు ఊదండపూర్ పరిధిలోని ఒంటి గుడిసె తండాలకు సంబంధించిన ఇళ్ల స్థలాల పట్టాలను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు మరియు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి భూ నిర్వాసితులకు అందజేశారు. ఉదండాపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితుల హక్కుల కోసం నేను ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటానని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అనిరుధ్ రెడ్డి గారు స్పష్టం చేశారు. శుక్రవారం జడ్చర్ల మండలంలోని చిన్నగుట్ట తాండ నిర్వహించిన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడుతూ...ఈరోజు ఉదండాపూర్ %-% వల్లూరు పరిధిలోని పలు తండాల వారికి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. మన సొంత ఊరు, మన పుట్టినిల్లు, మన మట్టిని వదిలి వెళ్లడం ఎంత బాధగా ఉంటుందో నేను బాగా అర్థం చేసుకోగలని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ, మీరు చూపిన పెద్ద మనసు, చేసిన త్యాగం వల్లే ఈరోజు ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు విజయవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈరోజు ఉదండాపూర్-వల్లూరు గ్రామాల పరిధిలోని 4 తండాలలోని 237 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రిజర్వాయర్ పూర్తయి నీళ్లు వదులుతే 8 లక్షల ఎకరాల రైతులకు పంటలలో బంగారు విత్తనాలు నాటే అవకాశం కలుగుతుందని,ఆ మహత్తర క్షణానికి నిజమైన మూలం మీరు చేసిన త్యాగమేనని,అందుకే మీ అందరిని నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే చెప్పారు. మీరు ఇచ్చిన భూముల విలువను డబ్బుతో కొలవలేము, కానీ ఆ త్యాగానికి సరైన గౌరవం లభించేలా నేను నిరంతరం కృషి చేస్తాననీ వ్యాఖ్యానించారు. ఈ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన ఒక్కరికి కూడా అన్యాయం జరగనీయను, చివరి వరకు మీతో నిలబడి, మీ హక్కులు, మీ న్యాయం సాధించే వరకు పోరాడుతానని భరోసా కల్పించారు. ఇప్పటికే ఉదండాపూర్‌కు సంబంధించిన అవార్డును త్వరగా పాస్ చేయాలని ఆర్డీవో గారికి నేను సూచించానని,మీ అందరికీ ఆర్థిక భరోసా కలగాలనే దిశగా త్వరితగతిన చర్యలు తీసుకుంటాంమని ఎమ్మెల్యే వివరించారు. ఇందులో ఎవరైనా ఈ పార్టీ, ఆ పార్టీ అని తేడా లేదనీ,మీరు చూపిన త్యాగం మన సమాజానికే గౌరవం తెచ్చే విషయమని,అందుకే ప్రతీ ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయి రైతుల పొలాలు పచ్చదనంతో కళకళలాడినప్పుడు, మీ త్యాగం ఫలితాన్ని ప్రతి ఒక్కరూ గుర్తిస్తారనీ,మీరు చేసిన త్యాగాన్ని చరిత్ర స్మరించుకుంటుందని ఎమ్మెల్యే వెల్లడించారు. మీ అందరి మద్దతు, ఆశీస్సులు నాకు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని,మీ కోసం, మీ హక్కుల కోసం నేను ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నవీన్, మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత గారు, %వాఁవీజ% చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , స్థానిక కౌన్సిలర్లు గుండు ఉమాదేవి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు





**మల్దకల్ ఆగస్టు29(ప్రజా జ్యోతి డివిజన్):**జాతీయ క్రీడా దినోత్సవం సందర్భముగా శుక్రవారం మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.పాఠశాలలో సుహాసిని పీడీ ఆధ్వర్యం లో కబడ్డీ,కోకో వాలీబాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.జాతీయ క్రీడా దినోత్సవ సందర్భముగా ఏర్పాటు చేసిన సమావేశములో విద్యార్థులు ధ్యానచంద్ జీవిత చరిత్ర గురించి,ఆటల వల్ల కలిగే లాభాల గురించి ఉపన్యసించడము జరిగింది.ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ,విద్యార్థులు క్రీడల వల్ల మానసిక ,శారీరక ఆరోగ్యాన్ని పొందుతారని, అదేవిధముగా క్రమశిక్షణ , పరస్పర సహకారం,క్రీడా స్ఫూర్తి ని పెంపొందించుకుంటారని తెలియజేశారు. విద్యార్థినులు చేసిన చక్కటి పిరమిడ్ లు అందరిని ఆకట్టున్నాయి.మల్దకల్ పాఠశాలలో విద్యనభ్యసించి జిల్లా మరియు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న పూర్వ విద్యార్థులైన నందిని, నరసింహను శాలువ పూల మాలలతో సత్కరించడం జరిగింది.అదేవిధముగా ఆటలలో పాల్గొని విజేతలైనా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుహాసిని,రాజేశ్వర్వరెడ్డి ,కే ఏ జ్యోతి, రమణమ్మ ,సుజాత ,మణెమ్మ ,గీత లోకేశ్వరి,పద్మ ,మంజుల బాయి,కే ఎస్ మల్లిక, బలరాం,అమీర్ పాషా,లక్ష్మణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## బలుసుపల్లె లో గణపతికి పూజలు..



**దేవరకద్ర ఆగస్టు 29 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని బలుసుపల్లి గ్రామంలో సిద్ధి వినాయక యూత్ తరఫున శుక్రవారం రాత్రి భక్తులు గణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. మూడవరోజు గణపతికి అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు చేశారు. తదుపరి వచ్చిన భక్తులకు యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వెంకటేష్ నరేష్ జంగా శ్రీనివాసులు రవికుమార్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ వేడుకలు..



**దేవరకద్ర ఆగస్టు 29 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని వెంకటయ్య పల్లె హాజీలాపురం గ్రామాలలో శుక్రవారం ప్రజలు బోనాల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ ఆలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. మహిళలు కొత్త బట్టలు ధరించి బోనపు కుండలను రంగురంగులతో అలంకరణ చేసి తలపై పెట్టుకుని మంగళ వాయిద్యాలతో డప్పు మేళాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వచ్చి అక్కడ ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి అమ్మవారికి భక్తి శ్రద్ధతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వర్షం పడినా కూడా ప్రజలు బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. భక్తుల సందడితో ఆలయం కిటకిలాడింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి ):**జానంపేట గ్రామంలో గుంటి వేణు(రిపోర్టర్)గారి మాతృమూర్తి దశదినకర్మలి లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది. వేణుగారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యుల వెంట... శ్రీరంగాపూర్ మండల నాయకులు పృథ్వీరాజ్,, శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ శివసాగర్,,, జానంపేట తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి,,,మండల పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ జే పర్వతాలు,, పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు,, పెబ్బేరు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రమేష్,, వేణు,, జానంపేట చాపల పర్వతాలు,,,సోషల్ మీడియా కన్వీనర్ ఖయ్యూం,, పెద్ద కురుమన్న,, .మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ యాదవ్,, తదితరులు పాల్గొన్నారు

# ఎరువులను అధిక ధరలకు విక్రయించినా.. . కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవు:

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు29:**నారాయణపేట జిల్లాలో ఎరువులను అధిక ధరలకు విక్రయించినా.. కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో 80 శాతం ఎరువుల విక్రయాలు సాఫీగా సాగాయని, మరో పక్షం రోజుల పాటు కొనసాగే 20 శాతం ఎరువుల విక్రయాలు కూడా అలాగే ఉండాలని ఆమె సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ఎరువుల డీలర్లకు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.జిల్లాలోని అందరు ఆధీకృత డీలర్లు ఎరువుల వ్యాపార లావాదేవీలు నిర్వహించుటలో వ్యవసాయ శాఖ సూచించిన నియమాలు/జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ఆదేశించారు. లేని పక్షంలో సంబంధిత చట్టముల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎరువులు విక్రయించేందుకు సరైన లైసెన్సు తప్పనిసరిగా ఉండాలనీ,అలాగే లైసెన్సు నూతనీకరణ కోసం 30 రోజుల ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.యం ఆర్ పి (అసలు) ధరలకన్నా ఎక్కువ ధరకు విత్తనాలు, ఎరువులు/పురుగుమందులు రైతులకు విక్రయించరాదన్నారు. ఎరువులు తప్పని సరిగా ఈ - పాస్ (ఈ-పాస్) యంత్రం ద్వారానే అమ్మాలని, ఈ-పాస్ (ఈ-పాస్) మిషన్ లో ప్రతి రోజు "క్లోసింగ్ బ్యాలెన్స్" నమోదు చేయాలని చెప్పారు. ఎరువులు రైతులదరికి అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు. ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో అమ్మరాదన్నారు. ఎరువులతో పాటు ఎటువంటి ఇతర ప్రొడక్ట్స్ ను రైతులకు బలవంతంగా విక్రయించరాదని, అలా చేస్తే ఆ డీలర్ల పై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు అమ్మిన ఎరువుల సంబంధించిన బిల్లులు వాటికి తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. స్టాక్ బోర్డ్ (నిల్వ పట్టిక) మరియు ధరల పట్టిక తప్పనిసరిగా కొనుగోలు దారులకు కనబడునట్లుగా ప్రదర్శించాలన్నారు. ప్రతి రోజు నిల్వ పట్టిక తప్పనిసరిగా "అప్ డేట్ చేయాలన్నారు. ఎరువుల అమ్మకం విషయములో ఫారం-"0" లు లైసెన్సులో నమోదు కాకుండా ప్రొడక్టు అమ్మరాదు, నిల్వ చేయరాదని తెలిపారు. లైసెన్సు డీలర్ల



షాపులో స్పష్టంగా కనిపించేటట్లు ప్రదర్శించాలని, దుకాణం యొక్క పేరు (నేమ్ బోర్డు), డోర్/షాప్ నెంబరు తప్పనిసరిగా కనబడేటట్లు పెయింట్ చేయించాలన్నారు. స్టాక్ రిజిస్టరు మరియు బిల్లు పుస్తకం విధిగా మండల వ్యవసాయ అధికారి/సహాయ వ్యవసాయ సంచాలకులు చే సర్టిపై (సంతకం) చేయించుకోవాలని, లేనిచో అమ్మకం ప్రారంభించరాదన్నారు. స్టాక్ రిజిస్టరు తప్పని సరిగా ప్రతి సవంత్సరం మార్చుకోవాలన్నారు. అమ్మకాలు ముగియగానే ఏ రోజు ఆ రోజు రిజిస్టరు లో నిల్వలు సరి చూసుకొని "అప్ డేట్ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం అమ్మకం ప్రారంభానికి ముందురోజు నిల్వలు స్టాక్ రిజిస్టర్ అప్ డేట్ చేశామో లేదో సరి చూసుకోవాలన్నారు. దుకాణంలో స్టాక్ రిజిస్టరు, బిల్లు పుస్తకం, ఇన్ వాయిస్ లు అందుబాటులో ఉండాలనీ అధికారులు పరిశీలనకు వచ్చినప్పుడు తప్పనిసరిగా చూపించాలనీ,షాపుగాని లేక గోడౌన్ మార్చినపుడు క్రొత్త డోర్ నంబర్ లైసెన్సులో విధిగా నమోదు చేయాలన్నారు. సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ..ఎరువుల విక్రయాలు విషయంలో డీలర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉన్న స్టాక్ ను సక్రమంగా విక్రయించాలని చెప్పారు. ఇటీవలే నారాయణ పేట మండలం జిలాల్ పూర్ గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న 34 బస్తాల యూరియా ను పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, వ్యవసాయ శాఖ ఏవోలు ఏఈవోలు, జిల్లాకు చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## డోలారోహన నామకరణ మహోత్సవం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వధించిన కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరుఆగస్టు 29 ( ప్రజా జ్యోతి):**తోమాలపల్లి గ్రామం లో భారత్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు నామకరణ డోలారోహన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వధించిన పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులులిఇట్టి కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ్ వర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకటరాములు, యాపార్ల రాంరెడ్డి, మాజీ యువజన అధ్యక్షులు గంధం రంజిత్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి,చంటి,.రాముడు, కృపాకర్ రెడ్డి,సహదేవుడు,సత్యనారాయన రెడ్డి,గ్రామ అధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు,శివకుమార్,బాలరాజు, విష్ణు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది......

## వినాయక విగ్రహానీకి ఘనంగా పూజలు

**- మాజీ ఉప సర్పంచ్ దంపతులు**



**చిన్నంబావి మండలం ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలోని శ్రీశ్రీ,రామాలయం ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. మాజీ ఉపసర్పంచ్ నరేంద్రర్ గౌడ్, భవిత దంపతులు స్వయంగా గణనాథుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు సమర్పించారు. ఆలయ ప్రాంగణం భజనలతో మారుమోగింది. మహిళలు, యువత, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవలయ్య కమిటీ సభ్యులు సహా గ్రామ ప్రజలంతా భక్తి శ్రద్ధలతో పాల్గొని వినాయకుని ఆశీర్వాదం కోరుకున్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి

**ం- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 29 ఆగస్టు (ప్రజా జ్యోతి)** నారాయణ పేట జిల్లాకు చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి నారాయణపేట జిల్లాకు పేరు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లాకు చెందిన దాదాపు 75 మంది విద్యార్థులు వివిధ క్రీడా పోటీల లో పాల్గొని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి వెండి, బంగారు పతకాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివిధ క్రీడలలో జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులు, వారి వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, కోచ్ ల సన్మాన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో కఠిన , కఠోర సాధన చేస్తే గాని జాతీయ స్థాయికి వెళ్ళలేమన్నారు. కానీ మన జిల్లాకు చెందిన ఇంత మంది విద్యార్థినీ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం జిల్లాకే గర్వ కారణం అన్నారామె. ప్రతిభ చాటిన క్రీడాకారులను సన్మానించడం మా బాధ్యత అన్నారు. జిల్లాకు చెందిన క్రీడాకారులకు జిల్లా యంత్రాంగం ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. క్రీడలు క్రమశిక్షణ,లైఫ్ స్కిల్స్ నేర్పుతాయన్నారు. ఆటలతో పాటు చదువు ముఖ్యమని చెప్పారు. జాతీయస్థాయి లో ప్రతిభ చాటిన విద్యార్థులను అంబాసిడర్లు గా చేస్తాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ..వెనక బడిన జిల్లాగా పేరున్న నారాయణపేట ప్రాంతంలో క్రీడల పరంగా అన్ని వసతులు స్థాయికి పేరు ఉందన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలన్నారు. భేటీ పడావో బేటి బచావో కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన ఇద్దరు క్రీడాకారులను అంబాసిడర్లు గా ఎంపిక చేసి ఆడపిల్లలను ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇంత మంది విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని ప్రతిభ చాటడం జిల్లాకు గర్వకారణం అన్నారు. ఇంతటితో ఆగకుండా ఇక ముందు కూడా ఆ పై స్థాయిలో ప్రతిభ చాటాలన్నారు. జిల్లా నుంచి ఒలింపిక్ క్రీడలకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. డీ వై ఎస్ ఓ వెంకటేష్ మాట్లాడుతూ.. ధన్వాడ కేజీబీవీ లో రెజ్లింగ్ హాల్ ఏర్పాటుకు మరియు నారాయణపేట స్టేడియం మైదానంలో ట్రాక్ ఏర్పాటు



కోసం జిల్లా కలెక్టర్ కొన్ని లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మైదానంలో క్రీడాకారులకు కావాల్సిన క్రీడా పరికరాలు గాని మైదానాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని క్రీడాకారులకు కలెక్టర్ ఇస్తున్న ప్రోత్సాహం మరువ లేనిదని ఆయన చెప్పారు. అంతకు ముందు కార్యక్రమంలో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన జిల్లా విద్యార్థులు బాలా మణి, బసంత్ మాట్లాడుతూ.. కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహంతో తాము భారత దేశం తరపున క్రీడల్లో పాల్గొని సత్తా చాటుతామని తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 52 క్రీడాకారులను కలెక్టర్ శాలువా, మెమెంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీజికల్ డైరెక్టర్లు సాయినాథ్, వెంకటప్ప, అనంతసేన,నరసింహులు రవికుమార్, స్వప్న, సౌమ్య, కోచ్ లు రఘు, శ్రీనివాస్, హారిక, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహం దగ్గర అన్నదానం ప్రారంభించిన:

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 29 ఆగస్టు (ప్రజా జ్యోతి)** నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం విగ్రహం దగ్గర పోలీసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలంతా వినాయక చవితి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని అందరూ సుఖశాంతోషలతో సంతోషంగా ఉండాలని ప్రజలకు, పోలీసులకు అంతా మంచి జరగాలని ఆ దేవుని పార్థించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 1485 గణేష్ విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని వాటికి జియో ట్యాగ్ చేయడం జరుగుతుందని ఏక్కడ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పోలీసులు తెలుసుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. వినాయక మండపాల దగ్గర వాలంటీర్లు తప్పకుండా ఉండాలని పోలీసు వారు తనిఖీకి వచ్చిన సమయంలో వారికి సహకరించాలని జిల్లా పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియా పై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ఇతర మతస్తులను కించపరిచే విధంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలలో లను నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఏక్కడ ఎలాంటి సమస్యలున్న వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్100 కి, 24ఔ7 పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670399 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, సిఐ శివ శంకర్, నరసింహ,లు వెంకటేశ్వర్లు, నరేష్,ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్, స్టాఫ్, హెూం గర్డ్స్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయించినా... కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవు.

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.




**నారాయణపేట నియోజవర్గం ప్రతినిధి 29 ఆగస్టు (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఎరువులను అధిక ధరలకు విక్రయించినా.. కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో 80 శాతం ఎరువుల విక్రయాలు సాఫీగా సాగాయని, మరో పక్షం రోజుల పాటు కొనసాగే 20 శాతం ఎరువుల విక్రయాలు కూడా అలాగే ఉండాలని ఆమె సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ఎరువుల డీలర్లకు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని అందరు ఆధీకృత డీలర్లు ఎరువుల వ్యాపార లావాదేవీలు నిర్వహించుటలో వ్యవసాయ శాఖ సూచించిన నియమాలు/జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ఆదేశించారు. లేని పక్షంలో సంబంధిత చట్టముల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎరువులు విక్రయించేందుకు సరైన లైసెన్సు తప్పనిసరిగా ఉండాలనీ, అలాగే లైసెన్సు నూతనీకరణ కోసం 30 రోజుల ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. (అసలు) ధరలకన్నా ఎక్కువ ధరకు విత్తనాలు, ఎరువులు/పురుగుమందులు రైతులకు విక్రయించరాదన్నారు. ఎరువులు తప్పని సరిగా ఈ – పాస్యంత్రం ద్వారానే అమ్మాలని, ఈ–పాస్ మిషన్ లో ప్రతి రోజు "క్లోసింగ్ బ్యాలెన్స్" నమోదు చేయాలని చెప్పారు. ఎరువులు రైతులదరికి అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు. ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో అమ్మరాదన్నారు. ఎరువులతో పాటు ఎటువంటి ఇతర ప్రొడక్ట్స్ ను రైతులకు బలవంతంగా విక్రయించరాదని, అలా చేస్తే ఆ డీలర్ల పై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు అమ్మిన ఎరువుల సంబంధించిన బిల్లులు వాటికి తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. స్టాక్ బోర్డ్ (నిల్వ పట్టిక) మరియు ధరల పట్టిక తప్పనిసరిగా కొనుగోలు దారులకు కనబడునట్లుగా ప్రదర్శించాలన్నారు. ప్రతి రోజు నిల్వ పట్టిక తప్పనిసరిగా "అప్ డేట్ చేయాలన్నారు. ఎరువుల అమ్మకం విషయములో ఫారం–"0" లు లైసెన్సులో నమోదు కాకుండా ప్రొడక్టు అమ్మరాదు, నిల్వ చేయరాదని తెలిపారు. లైసెన్సు డీలర్ల షాపులో స్పష్టంగా కనిపించేటట్లు ప్రదర్శించాలని, దుకాణం యొక్క పేరు (నేమ్ బోర్డు), డోర్/షాప్ నెంబరు తప్పనిసరిగా కనబడేటట్లు పెయింట్ చేయించాలన్నారు. స్టాక్ రిజిస్టరు మరియు బిల్లు పుస్తకం విధిగా మండల వ్యవసాయ అధికారి/సహాయ వ్యవసాయ సంచాలకులు చే సర్టిఫై (సంతకం) చేయించుకోవాలని, లేనిచో అమ్మకం ప్రారంభించరాదన్నారు. స్టాక్ రిజిస్టరు తప్పని సరిగా ప్రతి సవంత్సరం మార్చుకోవాలన్నారు. అమ్మకాలు ముగియగానే ఏ రోజు ఆ రోజు రిజిస్టరు లో నిల్వలు సరి చూసుకొని "అప్ డేట్ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం అమ్మకం ప్రారంభానికి ముందురోజు నిల్వలు స్టాక్ రిజిస్టర్ అప్ డేట్ చేశామో లేదో సరి చూసుకోవాలన్నారు. దుకాణంలో స్టాక్ రిజిస్టరు, బిల్లు పుస్తకం, ఇన్ వాయిస్ లు అందుబాటులో ఉండాలనీ అధికారులు పరిశీలనకు వచ్చినప్పుడు తప్పనిసరిగా చూపించాలనీ,షాపుగాని లేక గోడౌన్ మార్చినపుడు క్రొత్త డోర్ నంబర్ లైసెన్సులో విధిగా నమోదు చేయాలన్నారు. సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. ఎరువుల విక్రయాలు విషయంలో డీలర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉన్న స్టాక్ ను సక్రమంగా విక్రయించాలని చెప్పారు. ఇటీవలే నారాయణ పేట మండలం జిలాల్ పూర్ గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న 34 బస్తాల యూరియా ను పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, వ్యవసాయ శాఖ ఏవోలు ఏఈవోలు, జిల్లాకు చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి.

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 29 ఆగస్టు (ప్రజా జ్యోతి)** మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ లు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలను ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, అభ్యంతరాల పరిష్కారం అనంతరం వచ్చే నెల 2 న వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను వెల్లడిస్తామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, 31న డీ పీ వో ఆధ్వర్యంలో అభ్యంతరాల పరిష్కారం జరుగుతుందని, అనంతరం సెప్టెంబర్ 2 న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని ఆమె తెలిపారు. జిల్లాలోని ధన్వాడ, మరికల్, ఊట్కూర్ మండలాలలో 650 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాలు 8 ఉన్నాయని, అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఆయా పోలింగ్ కేంద్రాల పై తుది నిర్ణయం తీసుకుందామని సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 30న( శనివారం ) మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సుదర్శన్ రెడ్డి, నగర అధ్యక్షుడు సాగర్, టిడిపి నాయకుడు రాఘవ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టు లను ఖండిస్తూ నారాయణపేట కొడంగల్ భూనిర్వాసితుల నిరసన

**భూ నిర్వాసిత నేతల అక్రమ అరెస్టులను ఖండించండి: భూ నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులను,భూనిర్వాసితుల సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 167వ జాతీయ రహదారిపై మఖ్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం సభ్యులు మాట్లాడుతూ మఖ్తల్ నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని గత 44 రోజులకు పైగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న సమస్యలను పరిష్కరించకుండా నేడు ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడడం హేయమైనా చర్య అని భూనిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు పుంజనూర్ ఆంజనేయులు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ విమర్శించారు. శుక్రవారం రోజు తెల్లవారుజామునే పోలీసుల చేత ప్రభుత్వం అరెస్టులకు పాల్పడడం దారుణం అన్నారు. అరెస్టు చేసి ధన్వాడ పోలీస్ స్టేషన్కు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందివ్వడంలో ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. అరెస్టు చేసి నిర్బంధించి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే అది మరింత ఉవ్వెత్తున లేస్తదని హెచ్చరించారు. నారాయణపేట దామరగిద్ద భూనిర్వాసితుల నేతలను అరెస్టు చేసి ధన్వాడ పోలీస్ స్టేషన్ కి తరలించడం ఏమిటని ప్రశ్నించారు. అరెస్ట్ అయిన వారిలో భూ నిర్వాసిత నేతలు జిల్లా గౌరవ అధ్యక్షులు జి వెంకట్రామిరెడ్డి గోపాల్ బలరా మహేష్ కుమార్ గౌడ్ ఆంజనేయ గౌడ్ జోషి రామకృష్ణ తదితరులు ఉన్నారు వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల జిల్లా కార్యదర్శి కేశవులు శ్రీనివాస్ గౌడ్,, రాఘవేందర్ రెడ్డి, తిమ్మారెడ్డి, ఉషన్ గౌడ్, కృష్ణ, రఘు, జిలాని, శ్రీనివాసులు, పూజారి సోమన్న, గొల్ల బాలయ్య, గజలప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బలరామ జయంతి వేడుకలు

**కాడెద్దుల బండి పై బలరాముడి ఊరేగింపు నిర్వహించిన రైతులు**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** బలరాముడు జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో జాతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నుండి జాతీయ కిసాన్ సంఘ్ సభ్యులు, రైతులు కాడెద్దుల బండి పై బలరాముడి చిత్రపటాన్ని ఉంచి పట్టణ పురవీధుల గుండా కురువ డోలు చప్పుడులతో భజన కీర్తనల మధ్య శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయం రామ్ లీలా మైదానం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం రామ్ లీలా వేసి పూజలు చేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతుల ఆరాధ్య దైవమైన బలరాముడు జయంతి సందర్భంగా మఖ్తల్ రోజుల్లో పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కూడా ముందుకు రావాలన్నారు. బలరాముడి ఆశీర్వాదాలతో ఈ ప్రాంతంలోని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటల్లో అధిక దిగుబడి పొంది రైతుల సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. ప్రస్తుతం యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారని రైతులంతా ఒక్కటిగా అయినప్పుడే రైతుల సమస్యపై పోరాటం చేసేందుకు బలం పెరుగుతుందన్నారు. కావున బలరాముడు జయంతి సందర్భంగా విచ్చేసిన ప్రతి ఒక్కరు కూడా రాబోయే రోజుల్లో తలపెట్టే ప్రతి ఒక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

**:అదనపు కలెక్టర్ నర్సింగరావు**



**గద్వాల ఆగస్టు29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** :మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే,ఈ నెల 30వ, తేదీ వరకు తెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు.వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 2వ, తేదీన వార్డు,గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా, ఈ నెల 30 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 31న అభ్యంతరాలను పరిష్కరిస్తామని, అనంతరం సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.ఈ నెల 30న(శనివారం)మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ సూచించారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## తూడుకుర్తిలో 2 రన్




**నాగర్ కర్నూల్ : (టౌన్) ఆగష్టు 29 ప్రజా జ్యోతి**నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని తూడుకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా పాఠశాల నుండి గ్రామ పురవీదుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రఘు జెండా ఊపి 2%ని% రన్ ను ప్రారంభించారు. ఈ రన్ ను తూడుకుర్తి నుండి సల్కర్ పేట గ్రామం వరకు నిర్వహించారు.ఈ 2రన్ లో పాఠశాల నుండి 6,7 తరగతి బాల బాలికలు మరియు 8, 9 ,10 బాల బాలికల విభాగాల బాల బాలికల ద్వారా 2కె రన్ నిర్వహించారు.పరుగు పందెంలో జూనియర్స్ విభాగంలో నుండి స్థానంలో ఎమ్.డి. రేహాన్ 6వ,తరగతి ఇంగ్లీష్ మీడియం,ద్వితీయ స్థానంలో చందు 7వ,ఇంగ్లీష్ మీడియం,తృతీయ స్థానంలో నవీన్ 6వ,తరగతి ఇంగ్లీష్ మీడియం సాధించారు.బాలికల జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం రమ్య 7వ, ఇంగ్లీష్ మీడియం, ద్వితీయ స్థానం అభివర్షిత 7వ,తరగతి ఇంగ్లీష్ మీడియం,తృతీయ స్థానం వైష్ణవి 7వ,తరగతి ఇంగ్లీష్ మీడియం సాధించారు. సీనియర్స్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం ధనుంజయ్ 10వ, తరగతి ఇంగ్లీష్ మీడియం, ద్వితీయ బహుమతి నరేష్ 8వ, తరగతి ఇంగ్లీష్ మీడియం, తృతీయ బహుమతి గణేష్ 9వ,తరగతి ఇంగ్లీష్ మీడియం, సాధించారు.బాలికల సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం వైష్ణవి 8వ,తరగతి ఇంగ్లీష్ మీడియం, ద్వితీయ స్థానం అపూర్వ 8వ,తరగతి ఇంగ్లీష్ మీడియం,తృతీయ స్థానంలో విజయలక్ష్మి 8వ, తరగతి,అభివర్షిత 8వ,తరగతి ఇంగ్లీష్ మీడియం సాధించారు.అనంతరం పాఠశాలలో ఖో ఖో,క్రీడా పోటీలు,తెలుగు భాష క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణమోహన్,ప్రకాష్ బాబు,గోపాల చారి, రమేష్, మురళీధర్ గౌడ్, సఫియా సుల్తానా, కే.బి.రాధా, పద్మమ్మ, స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సామరమేష్ తెలిపారు.

## నియోజకవర్గ 108 అంబులెన్సులు సేవలు బాగున్నాయి

**ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి**



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 29 ఆగస్టు (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో, ప్రజలకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే గారు రివ్యూ చేయడం జరిగింది అందులో భాగంగా నియోజకవర్గం లోని 108 అంబులెన్స్ సేవలపై కూడా రివ్యూ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గం లో ఏ మండలంలోని ఏ గ్రామంలో నైనా వైద్య సహాయం అవసరం వస్తే వెంటనే మీరు108 అంబులెన్స్ కు ఫోన్ చేసి వెంటనే,సంఘటన స్థలానికి సిబ్బంది చేరుకుని, మీకు అంబులెన్స్ లోనే టెక్నీషియన్ సహాయంతో ప్రథమ చికిత్స చేస్తూ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి చేరుస్తుంది ఈ సేవలను నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్సులు పనితీరు మంచిగా ఉందని సిబ్బందిని మరియు సంస్థ అధికారులను అభినంది, సిబ్బందికి తగిన సూచనలు చేశారు

# ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నీరు నిల్వ లేకుండా చూడాలి

: కలెక్టర్ విజయేందిర బోయి


**మహబూబ్ నగర్ ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలో శుక్రవారం "డ్రై డే" సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పలు కాలనీలు పర్యటించిన కలెక్టర్ విజయేందిర బోయి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి నీరు నిల్వ లేకుండా చూడాలి అని పలు కాలనీలలోనీ ప్రజలకు అవగాహన కల్పించారు. "డ్రై దే" సందర్భంగా చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమాలు పరిశీలించారు. మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల సందర్శించిన కలెక్టర్ ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే సందర్భంగా పరిశుభ్రత కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. అదేవిదంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం డ్రై డే సందర్భంగా జిల్లా కలెక్టర్ వినాయక్ నగర్, ఎదిర, శేషాద్రి నగర్ లలో పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలించారు. బి కె.రెడ్డి కాలనీ లో మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల 1 ను సందర్శించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలలో చెత్త, నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా ప్రతి ఇంటి లో ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు చెత్త నీరు నిల్వ లేకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలలో వాడని పాత్రలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కుండీలలో వర్షపు నీరు నిలిచి దోమలు లార్వా వృద్ధి చెందుతాయని అన్నారు. దోమకాటు వలన కీటక జనిత వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు వంటి వ్యాధులు ప్రభలుతాయని తెలిపారు. వినాయక్ నగర్ లో ఇండ్ల నుంచి వచ్చిన మురుగు నీరు, వరద నీరు నిల్వ ఉండడం చూసి మున్సిపల్ కమిషనర్ ను మట్టి వేసి నీరు నిల్వ లేకుండా చూడాలని ఆదేశించారు. ఎదిర లో ఓపెన్ ప్లాట్ లలో వర్షపు నీరు నిల్వ ను గమనించిన కలెక్టర్వర్షం నీరు ఆగడం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది దోమ కాటు వలన డెంగ్యూ,మలేరియా కీటక జనిత వ్యాధులు కేసులు ప్రబలుతాయని, ఓపెన్ ప్లాట్ యజమానులకు నోటీసులు జారీ చేయాలనిఇ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు ఎదిర లో ఒక ఇంటిని పరిశీలించి ఇంట్లో వాన నీరుకి చిన్న చిన్న డబ్బాలలో, కుండీలో, నీరు నిల్వ ఉండటం, వాటిలో తోక పురుగులు వుండటాన్ని కల్లెక్టర్ గమనించారు. నీరు తొలగించాలని, మున్సిపల్ వైద్య సిబ్బందిని



ఆదేశించారు. ఇంట్లో ఉన్న వారితో మాట్లాడుతూ పరిసరాల్లో చెత్త, నీరు నిల్వ లేకుండా శుభ్రం చేసుకోవాలని అలా నీరు ఉండడం డెంగ్యూ కేసులు వస్తాయని, ముఖ్యంగా పిల్లలకు తొందరగా వచ్చే ఉంటుంద ని కలెక్టర్ వారికి అవగాహన కలిగించారు. అనంతరం శేషాద్రి నగర్ లో డెంగ్యూ కేసు నమోదు అయిన వ్యక్తి ఇంటిని పరిశీలించారు. ఇంటి ఆవరణలో చెత్త, నీరు నిల్వ లేకుండా కూలర్లు, కొబ్బరి చిప్పలు, కుండీలు శుభ్రం చేసుకోవాలని సూచించారు. అనంతరం బి. కె.రెడ్డి కాలనీ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల 1ను సందర్శించారు. పరిసరాలలో నిలిచి ఉన్న నీటిని పరిశీలించారు. నీరు నిల్వ లేకుండా పరిశుభ్రం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేక పోవడం గమనించారు. చెత్త లేకుండా క్లీన్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పాఠశాలలో జ్వరం వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ ఇప్పుడు ఎలా ఉంది? మార్నింగ్ ఏమైనా తిన్నారా? ఇప్పుడు ఆరోగ్యం బాగానే ఉంది కదా అని వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య శాఖ సిబ్బంది వారికి చికిత్స వివరాలు వెల్లడించారు. వంటగదిని పరిశీలించి ఈరోజు మెనూ ఏమిటి? మెనూ ప్రకారమే భోజనం పెడుతున్నారా ? అని పరిశీలించి గుడ్డు చిన్నగా గమనించి చిన్న గా ఉంటే తిరస్కరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంచార్జి ప్రిన్సిపల్ ను తొలగించాలని జిల్లా మైనార్టీ అధికారికి ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. శశి కాంత్,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలోనే వనపర్తి నెంబర్ వన్

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**పెబ్బేరు, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలోని 31 జిల్లాల్లో వనపర్తి జిల్లానే టాప్లో ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలంలోని 57 మందికి రూ. 57,06,612విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 38 మందికి రూ.9,81,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పెబ్బేరు ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ మల్లరవి, మంత్రుల సహకారంతో వనపర్తి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలానికి మొత్తం 800 ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. నియోజకవర్గానికి మొత్తం 3500 ఇండ్లను తెప్పిచ్చి ఇచ్చే బాధ్యత ప్రజలందరికి పెద్దపాలేరుగా ఉన్న మీ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తీసుకంటాడని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ఇళ్లను నిర్మించుకుంటే వారికి తన స్వంత ఖర్చులతో పట్టుబట్టలు తెచ్చి గృహప్రవేశం చేయించే బాధ్యత తనదేనని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో పెబ్బేరు మండలంలోని రంగాపూర్ నుంచి అయ్యవారిపల్లి వరకు డబల్ రోడ్డు మంజూరైందని, గత ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పారు. దేశచరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా 26 లక్షల మంది రైతులకు రూ.21000 లక్షల మేర రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని చెప్పారు. రానున్న మరో 15 ఏళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ఆగస్టు 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపీడీవోలతో మండలాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను ఎలాంటి సమస్యలైనా అధిగమిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో పనులను వేగవంతం చేసే విధంగా గ్రామ కార్యదర్శులు చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గృహ నిర్మాణ పనులను ప్రారంభించుకొనేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా రుణాలు అందించాలని అధికారులను సూచించారు. గృహ నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రాని లబ్ధిదారుల పేర్లను వెంటనే లాగిన్ నుండి తొలగించాలన్నారు. ప్రతివారం నిర్వహించే సమీక్షలో పురోగతి సాధించాలని, పనులలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డి ఈ కాశీనాథ్, డిపిఓ నాగేంద్ర, ఎల్ డి ఎం శ్రీనివాసరావు, అన్నిమండలాల ఎంపీడీవోలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## యూరియ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి

:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు




**గద్వాల ఆగస్టు29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** :యూరియ సరఫరా కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అన్నారు.జిల్లాలో ఉన్న యూరియ సరఫరా కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్ శాఖ పరంగా తీసుకోవలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు.జిల్లాలోని ఆయా మండల కేంద్రాలలో రైతులకు యూరియ సరఫరా చేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల వద్ద సిబ్బందిని కేటాయించడం తో పాటు అధికారులు అక్కడే ఉండి పరిస్థితులను పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు.రైతులకు క్యూ లైన్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటంతో పాటు,ఎప్పటికప్పుడు యూరియ సరఫరాకు సంబందించిన వివరాలను రైతులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.

# విద్య ద్వారానే సమాజంలో ఏదైనా మార్పు తీసుకు రాగలుగుతాం

పాలమూరు యూనివర్సిటీ పీ.జీ కళాశాల ప్రిన్సిపాల్

– 21వ శతాబ్దపు ఆవిష్కరణల ద్వారా విద్యాబోధనలో కొత్త మార్గం చూపుతున్న ఐ సి ఎఫ్ ఏ ఐ బిజినెస్ స్కూల్




**మహబూబ్ నగర్ ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** విద్య ద్వారానే సమాజంలో ఏదైనా మార్పు తీసుకు రాగలుగుతామని పాలమూరు యూనివర్సిటీ పీ.జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్ర వారం స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో ఐసిఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ వారి సహకారంతో ఐక్యూఏసి వారు నిర్వహిస్తున్న 21వ శతాబ్దపు ఆవిష్కరణల ద్వారా విద్యా బోధనలో మార్పులపై ఫ్యాకల్టీ నాలెడ్జ్ షేరింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో ఏదైనా మార్పు తీసుకు రాగలుగుతాం కాబట్టి విద్యను అందించే ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను సంస్కరించినప్పుడు వారు విద్యార్థుల్లో సృజనాత్మకతను సృష్టించి వారి ఆలోచన విధానంలో మార్పు తీసుకు వచ్చినట్లయితే సమాజం లో మార్పు అలాగే దేశం అభివృద్ధి చెందుతుంది అంటూ 21వ శతాబ్దపు ఆవిష్కరణల ద్వారా అధ్యాపకులను మేల్కొల్పుతూ విద్యకు కొత్త మార్గం చూపుతున్న ఐబీఎస్ వారిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 21వ శతాబ్దపు గ్లోబలైజేషన్, టెక్నాలజీ పరంగా విద్యా వ్యవస్థలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా బోధనా పద్ధతుల్లో మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉందంటూ ఒకప్పుడు విద్యార్థుల్లో బట్టీపట్టే విధానం ఉండేది మనం పుస్తకాల్లో ఉన్నది మాత్రమే అందించే వాళ్ళం టీచర్ ఏది చెబితే అదే వినేవారు కానీ ఇప్పుడు మనం చెప్పిన దానికంటే ఎక్కువ విద్యార్థి టెక్నాలజీ ద్వారా నేర్చుకుంటున్నాడు కనుక మనం కూడా నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా తయారు కావాలని బోధనా సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా విచ్చేసినటువంటి డాక్టర్ పి భాను శిరీష అసోసియేట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యా బోధన అభ్యసనలో పాటించాల్సిన టెక్నాలజీని ఏ విధంగా పెంపొందించుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏఐ టూల్స్ ను ప్రాక్టికల్గా ఆపరేట్ చేస్తూ ఆధ్యాపకుల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, ఐ.క్యూ. ఏ.సి.కో ఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రీదేవి, ఐ.బి.ఎస్. డిప్యూటీ మేనేజర్ సురేష్ తాకసి, సీనియర్ మేనేజర్. జి.రామ్ నర్సింహ్మారెడ్డి, ఉషాలక్ష్మి, మధుసూధన్ శర్మ, డాక్టర్. హరిబాబు, డాక్టర్. లక్ష్మి నరసింహ్మారావు, వాసంతి, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ?

# సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 1న బిజెపి జిల్లా కలెక్టరేట్ ముట్టడి..!

– బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** శుక్రవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా నూతన పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ 6 గ్యారంటీలు 421 హామీల మాటున తెలంగాణ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్లయిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలతో సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈ నేపథ్యంలో బిజెపి పార్టీ వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సిద్ధంగా ఉందని తెలిపారు. వార్డు మెంబర్ నుంచి జిల్లా పరిషత్ వరకు ఒక స్థానానికి ఆరుగురు అభ్యర్థుల జాబితా జిల్లా పార్టీకి చేరిందని పదేళ్ల టిఆర్ఎస్ రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసిగిపోయిన తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో ప్రత్యామ్నాయ వేదికగా బిజెపిని విశ్వసిస్తున్నారని నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ సూచన మేరకు అన్ని మండలాలు మున్సిపాలిటీ కేంద్రాలలో స్థానిక సమస్యలు, హామీల వైఫల్యాలపై ధర్నాలు ర్యాలీ ఆందోళన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో బిజెపి ఆందోళనలకు ప్రభుత్వం దిగివచ్చే అవకాశం కనిపించడం లేదని ప్రభుత్వం మెడల్ వంచి సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిజెపి రాష్ట్ర, జాతీయ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని శాసనసభ్యులు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు పార్లమెంటు సభ్యులు ఒక్క రూపాయి రాష్ట్ర ప్రభుత్వ నిధులు తేలేదని అసమర్ధ రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ పెద్ద ఎత్తున పోరుబాట చేపట్టనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి లరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ శ్రీమతి కల్పన జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి జిల్లా ఉపాధ్యక్షులు బాశెట్టి శీను కొత్తకాపు శివారెడ్డి రాఘువేందర్ గౌడ్ ముర్రాల్ నాయక్ గొర్ల బాబురావు శ్రీమతి పద్మావతి కార్యదర్శులు కొన్నూరు రామ్ రెడ్డి జంగం సురేందర్ కాటమోని కృష్ణ గౌడ్ తిరుపతయ్య మనీవర్ధన్ సాగర్ శ్రీమతి సరోజ మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ ఐటీ కన్వీనర్అంజి యాదవ్ సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి అని : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల – 2025 నిర్వహణ పై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలెక్టరేట్ వి.సి.కాన్ఫరెన్స్ హాల్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయనైనదని, వార్డుల వారీగా, గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా షెడ్యూల్ పై అవగాహన కల్పించారు. మండల స్థాయి లో నేడు 30.08.25 న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం (28.8.25) న ముసాయిదా వార్డ్ వారిగా ఓటర్ల జాబితా, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రచురించడం జరిగినదని, అట్టి జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉన్నచో ఆగస్టు 28 నుండి ఆగస్టు 30 వ తేదీ సాయంత్రం లోగా ఎం.పి.డి. ఓ కార్యాలయం లో లిఖిత పూర్వకంగా అభ్యంతరాలను తెలపాలని, అభ్యంతరాలను స్వీకరించిన ఎంపీడీవో లు పరిశీలించి తగు సవరణలు చేసి తుది జాబితా ప్రచురణ కై జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించాలని, అలాగే పోలింగ్ స్టేషన్ల జాబితా జిల్లా కలెక్టర్ కు ఆమోదం కొరకు సమర్పించాలని అన్నారు. సెప్టెంబర్ 2 న వార్డు ల వారీగా తుది ఫోటో ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.పి.ఓ పార్థ సారథి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## రెండు ఇసుక లారీలు పట్టివేత



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 29:** అలంపూర్ నియోజకవర్గం శుక్రవారం రాత్రి 1:00 సమయంలో ఎన్ హెచ్ 44 వ హైవే రోడ్డుపై కోదండపూర్ స్టేజ్ దగ్గర బ్లూ కోర్టు పోలీస్ వారు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రెండు ఇసుక లోడుతో లారీలు వస్తున్నందంతో అట్టి లారీలను ఆపీ చెక్ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా తాడిపర్తి నుండి హైదరాబాద్ కు అక్రమంగా ఇసుక తరలించడంతో అట్టి లారీలను కోదండపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అనంతరం లారీ డ్రైవర్లను విచారించగా డ్రైవర్ల పేర్లు లక్ష్మణ్,లింగారం రాజు ఓనర్ల పేర్లు పూజారి మల్లేష్,గ్రామం బాలనగర్ ఎం.మల్లేష్ గ్రామం ఫరూక్నగర్ రంగారెడ్డి అని తెలిపారు. కోదండపూర్ ఎస్ ఐ.కే మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

# 167 జాతీయ రహదారిపై ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయండి

**-తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీసీ ఐక్యవేదిక సభ్యులు**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని 167 జాతీయ రహదారికి కనెక్టివిటీగా ఉన్న పలు గ్రామాలకు వెళ్లే రహదారులతో పాటు పట్టణంలోకి వెళ్లే ప్రధాన రహదారులకు వెళ్లే సమీపంలో పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ పోలీసులను నియమించాలని బీసీ ఐక్యవేదిక సభ్యులు మక్తల్ తాసిల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో సంగంబండ రోడ్డుకు ఉన్న రాజకీయ ప్రముఖుల ఇళ్లతోపాటు ప్రైవేటు పాఠశాలలు ఉండడంవల్ల అనునిత్యం వాహనాలు పెద్ద మొత్తంలో తిరుగుతూ ఉంటాయని అంతేకాకుండా పాఠశాలలకు ఉదయం 9 గంటలకు విద్యార్థులు వెళ్లేటప్పుడు కానీ వదిలినప్పుడు ఒక్కసారిగా రద్దీ ఏర్పడుతుందని జాతీయ రహదారి నుండి పట్టణంలోకి వెళ్లే ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డుకు వ్యాపార సముదాయాలు ఉన్నందున పెద్ద వాహనాలు వస్తే చాలు ఆ ప్రాంతం పూర్తిగా స్తంభించిపోతుందని దుకాణ సముదాయాల ముందు పెద్ద సంఖ్యలో వాహనాలు నిలపడం వల్ల ఆ మార్గం రద్దీగా మారుతుందన్నారు. అయితే గతంలో ఇట్టి సమస్యలు మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లిన వారు దుకాణ యజమానులకు హెచ్చరించిన ప్రయోజనం లేకపోయింది. రోజు నిత్యావసర సరుకులు లేదా వ్యక్తిగత అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఇట్టి రద్దీ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం వల్ల పలుమార్లు రోడ్డు ప్రమాదాలు చోట్ల చేసుకోవడంతో ప్రాణం ఇస్తాం కూడా జరిగింది. కావున ట్రాఫిక్ ను క్లియర్ చేసేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుతో పాటు ట్రాఫిక్ పోలీసులను నియమించే దిశగా చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని బీసీ ఐక్యవేదిక సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి. వి. రవికుమార్, మక్తల్ నియోజకవర్గ యువత అధ్యక్షులు అశోక్ గౌడ్, తిరుమలేష్, సంతోష్, శేఖర్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బి. రాము




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 29 ఆగస్టు (ప్రజా జ్యోతి)** అఖిల భారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర మొదటి మహాసభలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో 25,26 ఆగస్టు 2025 తేదీలలో జరిగాయి. దీంట్లో నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామానికి చెందిన బి రాము తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బి. రాము గత 40 సంవత్సరాలుగా విద్యార్థి, రైతు,ప్రజా ఉద్యమాల్లో తనకంటూ ఒక ముద్ర వేసుకొని ఈ ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమ కమ్యూనిస్టు నాయకులుగా కొనసాగుతున్నారు. కోటకొండ గ్రామంలో 1988 సంవత్సరంలో భగత్ సింగ్ యువజన సంఘం ఏర్పాటు చేసుకోవడంలో తన వంతు పాత్ర ఉన్నది.యువతను కూడగట్టడం చైతన్యం చేయడం జరిగింది. నారాయణపేట జూనియర్ కళాశాల ఎన్నికల్లో ప్రగతి శీల విద్యార్థి సంఘం తరపున పోటీ చేసి గెలుపొందారు.1989 సంవత్సరం నుండి పి డి ఎస్ యు గా పనిచేస్తు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తిరిగి ఉద్యమాలు నిర్మించారు. విద్యార్థులను సమీకరించి చైతన్యపరిచి ఉద్యమ బాట పట్టించారు. కోటకొండ పరిసర ప్రాంతాల్లో రక్షిత కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కై జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. రక్షితకౌలు రైతులకి భూములు అందే వరకు వారి వెన్నంటి ఉన్నారు. ఈ క్రమంలో రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు.1995 సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కోటకొండ గ్రామానికి ఎంపీటీసీగా గెలుపొందారు.జిల్లా ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతూ,2001 సంవత్సరంలో కోటకొండ గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. (2001 సంవత్సరం లో కోటకొండ గ్రామ ఎంపీటీసీగా కూడా భార్య జయలక్ష్మి గెలుపొందారు) ఉమ్మడి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా నారాయణపేట ప్రాంతంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితాన్ని కూడా అనుభవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత నూతన జిల్లాలు ఏర్పడితే నారాయణపేట జిల్లా కాకపోవడంతో జిల్లా ఉద్యమంలో కూడా తన వంతు పాత్ర పోషించారు. నారాయణపేట మండలం అతిపెద్ద గ్రామమైన కోటకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జరిగిన ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారు. ప్రస్తుతం కోటకొండ గ్రామానికి భార్య జయలక్ష్మిబి. రాము సర్పంచుగా కొనసాగుతున్నారు. నారాయణపేట ప్రాంతానికి సాగునీరు, తాగునీరు కావాలని జాయమ్మ చెరువు ఎత్తిపోతల పథకం చేపట్టాలని, ఆ తర్వాత నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని జలసాధన సమితి ఏర్పాటు చేసి దాంట్లో ముఖ్యమైన నాయకునిగా కొనసాగారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ( జి ఓ నం 69)సాధన కోసం జరిగిన పాదయాత్రలో 13 రోజులపాటు 300 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. అనేక పోలీస్ అక్రమ కేసులు, పోలీసు నిర్బంధాలను ఎదుర్కొన్నాడు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని, నారాయణపేట టౌన్ లోని మైనారిటీ కాలనీ, చిట్టెం నర్సిరెడ్డి కాలనీ వాసులకు మద్దతుగా నిలబడ్డారు. నారాయణపేట జిల్లా ఏర్పాటు అయిన తర్వాత సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి గా పనిచేస్తున్నే, అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. దేశంలో రైతాంగ ఉద్యమాలు చేస్తున్న లో కూడా భాగస్వామిగా ఉంటూ రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. తేదీ 25 26 ఆగస్టు 2025 తేదీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య రైతు సంఘం మొదటి మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బి. రామును రాష్ట్రవ్యాప్తంగా హాజరైన మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా నిజామాబాద్ కు చెందిన ప్రభాకర్ ను రాష్ట్రవ్యాప్తంగా హాజరైన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోటకొండ గ్రామానికి చెందిన బి రాము ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలని బలమైన రైతు సంఘంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాము.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఫెర్టిలైజర్ డీలర్స్,వ్యవసాయ శాఖ ఏ.డి.లు, మండల వ్యవసాయ అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు యూరియా అందించడంలో ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగడానికి వీల్లేదని, గుళికలు, ఇతర మందులు, వస్తువులు గాని కొంటేనే యూరియాను అమ్ముతామని ఒకదానికి ఒకటి లింకు చేయరాదని హెచ్చరించారు. గోడౌన్ లో యూరియా పక్కకు తీసి పెట్టి చిన్న రైతులకు లేదని చెప్పడం లాంటివి చేయరాదని, రెగ్యులర్ గా పెద్ద మొత్తంలో కొనే రైతుల కొరకు చిన్న రైతులకు యూరియాను ఆపకూడదని సూచించారు ఎం.ఆర్.పి. ధరలకే యూరియాను అమ్మాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎం.ఆర్.పి. ధరల కంటే అధిక రేటు కు, బ్లాక్ మార్కెట్లో అమ్మితే డీలర్ ల లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని. ఎక్కడ ఏ రైతుకు ముఖ్యంగా చిన్నకారు రైతుకు ఎటువంటి సమస్యలు రానివ్వకుండా చూడాలని అన్నారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని డీలర్స్ కు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, డీలర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల చేత పూజలు అందుకుంటున్న గణపయ్య..



**దేవరకద్ర ఆగస్టు 29 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా మూడవ రోజు అయిన శుక్రవారం భక్తుల చేత గణపయ్య పూజలు అందుకుంటున్నారు. వివిధ వాడలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద భక్తులు ప్రత్యేకంగా అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే వాసవి కనకా పరమేశ్వరి ఆలయంలో కూడా గణేష్ విగ్రహానికి భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కూడా గణేష్ మండపాల వద్ద గణపతి విగ్రహాలను కూర్చోబెట్టి భక్తులు భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు నిర్వహించి భజన కార్యక్రమాలు చేస్తున్నారు. అలాగే మంటపాల వద్ద దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

# భగవాన్ బలరామ్ జయంతి సందర్భంగా

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 29 ఆగస్టు (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా సత్యాన్న స్వామి కమాన్ చౌరస్తా దగ్గర భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో నగర కమిటీ నిర్వహించిన శ్రీ భగవాన్ బలరాం జన్మదిన ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో నందు పట్టణ కమిటీ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప అధ్యక్షతన గౌరవ సభ్యులు రాష్ట్రీయ స్వయం సంక్ నగర సంచాలక్ డాక్టర్ మదన్మోహన్ రెడ్డి గారు రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ బిజెపి ఉద్యమ నాయకులు నాగరావ్ నామాజీ సేంద్రియ వ్యవసాయ ఫైవ్ లియర్స్ ఫౌండేషన్ నాయకులు డాక్టర్ చంద్రమోహన్ గారు కేంద్ర న్యాయ సలహాదారు రఘువీర్ అడ్వకేట్ భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ గారు జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి గారు పాల్గొని శ్రీ భగవాన్ బలరాం యొక్క పూజను గంగా మాత పూజ భూ మాత పూజ గోపూజ నాగలి పూజ భారత్ మాత పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అందులో భాగంగా డాక్టర్ మదన్మోహన్ రెడ్డి భగవాన్ బలరాం పండుగ పురస్కరించుకొని రైతు లేనిదే రాజ్యం లేదు బౌజ్యం లేదు రైతు సంపాదించలేదు దేశానికి ఆహారం లేదు రైతు ఆర్థికంగా స్వలాభం మన పొంది వారి కుటుంబంలో ఆర్థికంగా బాగుండాలని కోరడం జరిగింది దేశానికి ముఖ్య భూమిక రైతాంగం అని తెలిపినరు భాజపా నాయకులు నామాజీ నాగరావ్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో భగవాన్ బలరాము ఆదర్శం సూపించి తానే స్వయంగా నాగలి పట్టుకొని దున్ని భూమి మీద విత్తనాలు పోసి ఉత్పత్తి పెంచడం ఈ ప్రపంచానికి నేర్పించడం జరిగిన సందర్భంగా భగవాన్ బలరాముని ఆదర్శం తో మనమంతా ఈరోజు ఇంత సుభిక్షంగా ఉండడం జరిగింది రైతు రాత్రింబవళ్లు శ్రమించి కష్టపడితేనే దేశానికి ఆహార సంపద ఉన్నది ఈ రోజు ప్రపంచం తలా ఎత్తుకొని దిశగా రైతు ఎదుగుదల కావడం జరిగింది ఈ ప్రాంతంలో అత్యధికంగా వ్యవసాయం రైతాంగం మీదనే ఆధారపడి ఉన్నది ఎంతో కష్టించి పంట పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించినప్పుడే రైతు ఆనందంగా జీవిస్తాడు రైతులని దళారులు మోసం చేస్తూ వ్యవసాయదారుల నిలువున మోసం చేస్తున్నారు వెంటనే స్పందించి నిలుదోపిడిని అరికట్టాలని తెలపడం జరిగినది డాక్టర్ చంద్ర మోహన్ గారు ఈ ప్రాంతంలో ప్రజలకు మంచి ఆహారం ఇవ్వాలన్నా భూమిలో పోషకాలు కలగాలన్న సేంద్రియ వ్యవసాయానికి పాటుపడి ప్రజలకు మంచి ఆహారం ఇవ్వడానికి మనమందరం పాటుపడాలి ఈరోజు రైతు బాగుంటేనే ఆరోగ్యం బాగుంటుంది రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందుకేనే రైతుకు మేలు చేకూరే అవకాశం ఉన్నది ఈ ప్రాంతంలో ఎవరికైనా ఉచితంగా సేంద్రియ ఎరువులు గో ఆదారిత వ్యవసాయంపై మక్కువ చూపాలన్న ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి నేను ముందు ఉంటాను ఈ ప్రాంతంలో మా యొక్క షెడ్ లోపల ఎన్నో ఔషధ గుణాలున్న పండ్ల చెట్లు, పూల చెట్లు ఇలాంటి ఎరువులు లేకుండా వేయడం జరిగినది ప్రజలు కూడా సేంద్రీయ వ్యవసాయం పాటిస్తే చాలా బాగుంటుంది మన కుటుంబం



ఆరోగ్యంగా ఉండడానికి చాలా మేలు చేకూరుతుంది అని చెప్పడం జరిగింది పట్టణ కార్యదర్శి అనంతరెడ్డి మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో పొలా ఈ ప్రాంతంలో రైతన్న సమస్యలు నిరంతరంగా ఎప్పటికప్పుడు పోరాడుతూ ప్రభుత్వంతో సమస్యలు పరిష్కరించడానికి భారతీయ కిసాన్ సాంగ్ ముందుండి పరిష్కరించడం జరిగినది ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్యలైన గాని నీటి సమస్యలైనా గాని రెవెన్యూ సమస్యలైన గాని వ్యవసాయం పండించిన పంటలు ఉత్పత్తి అవకతవకలను కూడా ఎప్పటికప్పుడు భారతీయ కిసాన్ సాంగ్ ఉండే రైతుకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం మీద దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించడానికి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్నది కిసాన్ సంఘ నాయకుడు వెంకోబా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భారతీయ కిసాన్ సంగ్ రైతాంగ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్య పరిష్కరించడానికి ముందుండి ఈ ప్రాంతంలో 69 జీవో ద్వారా సాగునీరు అందించడానికి భారతీయ కిసాన్ సన్ చేసిన పోరాటం వల్ల ఈరోజు మనకు మంజూరు కావడం జరిగినది ప్రభుత్వం కూడా రైతులకు ఈ ప్రాజెక్టుకు మంజూరైన సాగు నీరుని పైప్ లైన్ల ద్వారా ఎత్తిపోతల పథకం కృష్ణమ్మ నీటిని భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా ఉట్కూర్ రిజర్వాయర్కు అక్కడినుండి జాజాపురం రిజర్వాయర్ నుండి జయమ్మ చెరువు వరకు అక్కడినుండి కాన్కుర్తి రిజర్వాయర్కు నీరు పారించే ఎత్తిపోతల పథకానికి రైతులందరూ సామూహికంగా పొలాలు సరైన ధరకు ఇవ్వాలని తక్కువల తక్కువ 24000 లక్షల ఒక ఎకరాకు చేయించాలని చెప్పి ప్రభుతానికి విన్నవించడం జరిగింది ప్రభుత్వం కూడా ముఖ్యమంత్రి పాలమూరు సదస్సులో 20 లక్షల రూపాయలు ఇస్తాము కాబట్టి ప్రభుత్వం ఇంకా నాలుగు లక్షలు చేసి మనస్ఫూర్తిగా ప్రభుత్వం తీసుకోవాలని రైతులని ఇబ్బంది పెట్టకుండా రైతులని తీవ్రంగా వ్యతిరేకించకుండా దౌర్జన్యం చేయకుండా రైతుల మన్ననలు పొందుతూ తీసుకోవాలని కోరడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో నగర కమిటీ మండల కమిటీ జిల్లా కమిటీ సభ్యులందరూ పాల్గొని అత్యధిక రైతులు కూడా పాల్గొనడం జరిగింది ఘనంగా బలరామోత్సవాలు నారాయణపేట జిల్లాలో జరుపుకోవడం సంతోషించే విషయం

# రెండు గ్రామాల ప్రజల మధ్య ఘర్షణ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 29:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలం యాపదిన్నె గ్రామస్తులు,వెంకటాపురం గ్రామస్తుల మధ్య ఘర్షణ వాతావరణ ఏర్పడింది.యాపదిన్నె గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం యాపదిన్నె గ్రామానికి చెందిన బర్న అనే వ్యక్తి పొలం వెంకటాపురం గ్రామానికి చెందిన కురువ కేశవులు పొలం ఒకే చోట ఉండగా బర్న కొడుకు ప్రసంగి ఉల్లిగడ్డల పంట వేయగా ఉల్లిగడ్డ పంట పూర్తి కావడంతో ఆ ఉల్లిగడ్డలు తీసుకొని కురువ కేశవులు పొలంకు ఆనుకొని ఎద్దుల బండి ద్వారా పోతుండగా,మా పొలంలో ఎందుకు పోతున్నావు నీకు ఇక్కడ బాటలేదని ప్రసంగిని కురువ కేశవులు కొట్టడం జరిగింది.గత నాలుగు రోజుల క్రితం జరిగిన సంఘటన.గొడవ జరిగి నాలుగు రోజులైన అట్టి విషయాన్ని ప్రసంగి వాళ్ళ నాన్నకు చెప్పలేదు గ్రామస్తులు అట్టి విషయాన్ని బర్న కుటుంబీకులకు తెలపడంతో మా వాడిని ఎందుకు కొట్టారు అని యాపదిన్నె గ్రామం నుండి వెంకటాపురం గ్రామానికి వెళ్లి కురువకేశవ కుటుంబీకులపై దాడి చేయడం జరిగింది.ఈ దాడిలో రెండు గ్రామాల ప్రజలకు తీవ్ర గాయాలు కావడం జరిగిందని ఈ దాడి శుక్రవారం ఉదయం 8 గంటలకు జరిగింది అని తెలిపారు.

## పెబ్బేర్ మోడల్ స్కూల్లో లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు భాషా దినోత్సవాలు



**పెబ్బేరు ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి):** పెబ్బేరుపట్టణంలోనిమోడల్ స్కూల్ లో ఈరోజు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు మరియు విద్యార్థులకు టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించడం జరిగింది నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. అదేవిధంగా ఇటీవలే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో ఆడిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ పిల్లల నుండి పెద్దల వరకు అన్ని వయసుల వారు ఏదో ఒక క్రీడను ఆడాలని శారీరకంగా దృఢత్వంగా ఉండాలని అప్పుడే మానసిక దృఢత్వం కలిగి ఉంటారని పేర్కొన్నారు. ధ్యాన్ చంద్ జీవిత విశేషాలను తెలియజేశారు. గిడుగు రామమూర్తి తెలుగు భాషకు చేసిన సేవలను విజయలక్ష్మి సుమిత్ర నాగమణి అంజనీ దేవి లు వివరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వ్యవహారిక భాషకు గిడుగు పిడుగు లాంటివాడని సవర భాష కోసం విశేషంగా కృషి చేశాడని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో పిడి కమలాకర్ అధ్యాపకులు మంగమ్మ అబ్దుల్ మోసిన్ రమేష్ వేణు నర్సింహులు గంగాధర్ ఖదీర్ అంజనీ దేవి హేమలత సాహిత్య ఉదయ వేణుగోపాల్ మంజునాథ్ లు పాల్గొన్నారు

## బాల బ్రహ్మేశ్వర స్వామి ని దర్శించుకున్న కర్ణాటక మంత్రి

స్వాగతం పలికిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 29:** శుక్రవారం కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్,సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి ఎన్.ఎస్.బోసురాజు సతీమణి తో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోజోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి నీ దర్శించుకోవడం జరిగింది.మంత్రి కి ఘన స్వాగతం పలికిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఇరువురు కలిసి దేవాలయంలో ప్రత్యేక పూజలు,చండీ హోమన్నీ నిర్వహించడం జరిగింది.మంత్రి కి సంపత్ కుమార్ కి దేవాలయ అర్చకులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించడం జరిగింది.ఆలయ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి తో కలిసి దేవాలయ అభివృద్ధి తదితర అంశాలు కర్ణాటక మంత్రి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,వైస్ చైర్మెన్ కుమార్,దేవాలయ కమిటీ సభ్యులు,మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.